## మాలలపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కొసం

ఖమ్మం

గురువారం 5

డిసెంబర్ 2024

# 26 నుంచి సంక్షేమం

### ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగులో నిర్మించిన గృహ సముదాయాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి

*జనవరి 26 నుంచి పేద ప్రజల కోసం నూతనంగా నాలుగు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగులో నిర్మించిన 80 ఇళ్ల గృహ సముదాయాన్ని ప్రారంభించి, ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అప్పగించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి కానుకగా పేదలకు 80 డబుల్ బెడ్ రూం ఇండ్లు అందిస్తున్నామని అన్నారు. సంవత్సరం క్రితం ప్రజల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని, గత 10 సంవత్సరాల సమయంలో జరిగిన అవకతవకలను సరి చేసేందుకు సంవత్సర సమయం పట్టిందని అన్నారు.*

## మంచుకొండ బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా..

శనివారం స్థానిక తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరావు క్యాంపు కార్యాలయంలో జరిగినటు వంటి ఖమ్మం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు శ్రీ పువ్వల్ల దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ రఘునాధపాలెం మండలం మంచుకొండ పరిధిలో ఏర్పాటు

ఖమ్మం నియోజకవర్గ
విస్తృతస్థాయి సమావేశం

### అర్హులందరికి ప్రభుత్వ పథకాలు చేరేలా

## పటిష్ట కార్యాచరణ

# కబ్జాకోరులపై ఉక్కుపాదం మోపండి

### మీవెంట మేం ఉంటాం

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**రాజన్న సిరిసిల్ల :** ప్రభుత్వ భవనాలు మంచి పనులు చేయాలంటే సర్కార్ భూములే లేకుండా చేశారు జిల్లాకు నవోదయ స్కూల్ మంజూరు కాబోతోంది. వేములవాడ ను ప్రసాద్ స్కీం కింద చేర్చబోతున్నాం ఈ ప్రాంత అభివృద్ధి కోసం అవసరమైన నిధులను కేంద్రం నుండి తెచ్చేందుకు యత్నిస్తా గతంలో నన్ను ఏ కార్యక్రమాలకు పిలవలేదు, ఎప్పుడైనా పిలిస్తే ఆ అధికారిపై బదిలీ వేటు వేసే వాళ్లు ఇప్పుడైనా ప్రజల కోసం కలిసి పనిచేద్దాం అభివృద్ధి సాధిద్దాం. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్:సిరిసిల్ల కలెక్టరేట్ లో దివ్యాంగులకు కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఉపకరణాల పంపిణీ సహకరిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కు విప్ ఆది శ్రీనివాస్ ధన్యవాదాలు. గత పాలకులు ప్రశ్నించే గొంతులను నొక్కారని ఆవేదన మధ్యతరగతి వ్యక్తులకు అధికారమొస్తే, పేద మధ్య తరగతి ప్రజలకు మేలు బండి సంజయ్, నేను, పొన్నం ఆ వర్గానికి చెందిన వాళ్లమే రాజన్న ఆలయానికి ప్రసాదం స్కీం కింద ఏటా 50 కోట్లు ఇప్పించండి. సీఎస్సార్ నిధులతో అభివృద్ధికి సహకరించండి నవోదయ ఇప్పించండి కలిసి అభివృద్ధి చేసేందుకు మేం సిద్ధమన్న ఆది శ్రీనివాస్. అవకాశముంటే మిడ్ మానేరు నుండి విజయవాడ కు సీ ప్లేన్ మంజూరు చేయించాలని సంజయ్ కు ఆది వినతి అధికారం ఉంటేనే కలెక్టరేట్ కు వస్తాం. లేకుంటే కలెక్టర్ ను వేధిస్తామని చెప్పే వాళ్లకు బుద్ధి చెబుతాం ఆక్రమించిన స్థలంలో పార్టీ ఆఫీస్ పెడితే చర్యలు తీసుకుంటే తప్పేంటి? దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్న మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ. రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్ ను మళ్లీ కోరుతున్నా పేదల భూములను కబ్జాలు చేసినోళ్లను, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించనోళ్ల పై ఉక్కుపాదం మోపండి. మీ వెంట నాతోసహా వేల మంది అండగా ఉంటారు. ఈ విషయంలో మీరు ముందుకు పోవాలని కోరుతున్నా. అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర యంత్రాంగాన్ని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ భవనాలు నిర్మించాలంటే, మంచి పనులు చేయాలంటే ప్రభుత్వ స్థలాలు లేకుండా పోయాయని, గత బీఆర్ఎస్ పాలకులు, కేసీఆర్ కుటుంబం ధరణి పేరుతో ప్రభుత్వ భూములన్నీ ప్రైవేట్ చేశారని మండిపడ్డారు. అట్లాంటి వారిని ఉపేక్షించొద్దని, బుల్డోజర్లు దించాలని కోరారు. సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన దివ్యాంగులకు ఉప కరణాల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బండి సంజయ్ తోపాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, స్థానిక మున్సిపల్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే.

సమాజంలో అన్ని అవయవాలు ఉన్న మనమే అనేక సమస్యలకు సతమతమవుతున్నాం. ఇగ దివ్యాంగుల ఇబ్బందులు వర్ణనాతీతం. కానీ దివ్యాంగుల మనో నిబ్బరం, ధైర్యం గ్రేట్. మీకు మేం చేయాల్సిందల్లా అండగా ఉండటమే. నీతి నిజాయితీ ఉన్నోళ్లు వారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ వయోశ్రీ యోజన ఆర్.వి వై, పథకాల కింద ఈరోజు 69 లక్షల 54 వేల 911 రూపాయల విలువైన 675 పరికరాలను ఈరోజు 322 మంది దివ్యాంగులకు అందించడం చాలా సంతోషంగా ఉంది.

వీటిలో 87 బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిల్స్, 85 సాధారణ ట్రైసైకిల్స్, 126 బిటిఇ, హెయిరింగ్ ఎయిడ్స్, 80 వీల్ చైర్స్, 127 వాకింగ్ స్టిక్స్ తోపాటు వివిధ సహాయక కిట్లు, సీపీ కుర్చీలు, ఇతర ప్రత్యేక పరికరాలు కూడా పంపిణీ చేస్తున్నం. రెండేళ్ల క్రితం ఈ జిల్లాలోనే 1930 మంది దివ్యాంగులకు 2 కోట్ల 33 లక్షల 47 వేల 768 రూపాయల సమసవిలువైన పరికరాలను పంపిణీ చేసిన విషయం నాకింకా గుర్తుంది. అట్లాగే కరీంనగర్ జిల్లాలో కూడా గతేడాది పెద్ద క్యాంపు నిర్వహించి 750 మందికిపైగా కోట్ల రూపాయల ఖర్చు చేసి పరికరాలు అందించినం.

కేవలం నాలుగేళ్లలోనే నా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో దివ్యాంగులు, మహిళలు, వృద్దుల సంక్షేమం కోసం 100 కోట్లకుపైగా నిధులు ఖర్చు చేసినం. దివ్యాంగుల, వృద్దుల ఆశ్రమాలకు కేంద్రం పెద్ద ఎత్తున నిదులు మంజూరు చేస్తోంది.

రాబోయే రోజుల్లో రాజకీయాలకు అతీతంగా కలిసి ముందుకు పోవాలని భావిస్తున్నా. దారి తప్పుతున్నోళ్లను దారికి తెచ్చేందుకు యత్నిస్తా. నేను 5 ఏళ్లలో ఎన్నడూ కలెక్టరేట్ కు రాలేదు. ఏ కార్యక్రమంలో పాల్గొనలేదు. ఎందుకంటే గతంలో నన్ను ఏ కార్యక్రమానికి పిలవలేదు. కలెక్టరేట్ కు వెళితే.. వెంటనే బాధ్యులను బదిలీ చేసే వాళ్లు. అందుకే గతంలో ఒక ఎమ్మెల్యే కలిసి ప్రోగ్రాం పెడతామంటే... మ్యూజిక్ ప్రోగాం పెడదామా? అని వ్యంగ్యాస్త్రాలు విసిరా.

ఇప్పుడు ఆ పార్టీ నేతలు కలెక్టర్ ను దూషిస్తున్నరు అధికారులను పట్టుకుని తిడుతున్నరు. అటెండర్ నుండి కలెక్టర్ కావాలంటే కష్టపడి చదివి రావాలి

కలెక్టర్ ఎమ్మెల్యే లారా బీఆర్ఎస్ ప్రభుత్వం కబ్జా చేసిన స్థలాలు, భవనాలన్నీ స్వాధీన పర్చుకోండి. గతంలో ఎకరాలకు ఎకరాలు కబ్జాలు చేసి దోచుకుంటామంటూ చూస్తూ ఊరుకోవడానికి సిద్ధంగా లేం. పొట్టొడిని పొడుగోడు కొడితే, పొడుగోడిని పోచమ్మ కొడతదనే సంగతి గుర్తుంచుకోవాలి.

నేను మళ్లీ కోరుతున్నా పేదల భూములను కబ్జాలు చేసిటోళ్లను, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించనోళ్ల పై ఉక్కుపాదం మోపండి. మీ వెంట వేల మంది అండగా ఉంటారు. ఎందుకంటే ప్రభుత్వ భవనాలకు, మంచి పనులు చేయాలంటే ప్రభుత్వ స్థలాలు లేకుండా చేశారు. ధరణి పేరుతో భూములన్నీ దోచుకున్నరు. ఒక కుటుంబమే ఎక్కువగా లాభపడ్డది. ప్రభుత్వ భూములన్నీ ప్రైవేట్ పరం చేశారు. ఇకపై అట్లా జరగడానికి వీల్లేదు. సిరిసిల్ల జిల్లాలో నవోదయ స్కూల్ త్వరలో మంజూరు కాబోతోంది. ఆ మేరకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపినం. గతంలో ప్రసాద్ స్కీం కింద నిధులిస్తాం ప్రతిపాదనలు పంపాలని కోరితే నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మేం ప్రతిపాదనలు పంపిన వెంటనే పంపారు. అతి త్వరలోనే వేములవాడ రాజన్న ఆలయాన్ని ప్రసాద్ స్కీంలో చేర్చుతాం.

నేను ఎంపీగా, కేంద్ర మంత్రిగా గెలిచానంటే మీరు పెట్టిన భిక్షే. మీరు గెలిపిస్తేనే ఈ స్థాయికి వచ్చిన కలిసి పనిచేస్తా. కేంద్రం నుండి అవసరమైన నిధులన్నీ తెచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు యత్నిస్తా.

నా లక్ష్యం ఒక్కటే నా పార్లమెంట్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్క దివ్యాంగుడికి పరికరాలివ్వాలి. వాళ్లను అన్ని విధాలా ఆదుకోవాలి. మనసులో వారికి ఏ బెంగ లేకుండా రోజువారీ జీవితం గడిచేలా చేయాలన్నదే నా సంకల్పం. అందుకే నా పార్లమెంట్ పరిధిలో పరికరాలు అందకుండా ఇంకా ఎవరైనా దివ్యాంగులు మిగిలి ఉంటే వాళ్ల జాబితా కూడా రడీ చేయండి. వాళ్లందరికీ పరికరాలు అందించే ఏర్పాట్లు చేద్దాం. ఈ జిల్లాలో ఇకపై ఏ ఒక్క దివ్యాంగుడి నోటి నుండి నాకు పరికరం అందలేదనే మాట రావొద్దు

# వ్యాది నిరోధక “టీకాలు “తనిఖీ

**మధిర ఆర్సి ప్రజా జ్యోతి**

శనివారం ఉదయం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ బానోత్ కళా వతి బాయ్ ఆదేశాలు మేరకు జిల్లా సార్వా త్రిక వ్యా ధి నిరోధక టీకాలు పోగ్రామ్ అధికారి డాక్టర్ చంద్ నాయక్ చూ సన లు మేరకు జిల్లా వాక్సిన్ లా జీస్టిక్ మేనేజర్ చింతల వెంకట రమణ మండలం పరిధి లో పీహెచ్ సి దెందుకు రు ఎర్రా రాయపట్నం %ం౩% కాలనీ అంగన్వాడీ కేంద్రం లో జరుగుతున్న మాత శిశు సంరక్షణ కార్యక్రమం లో భాగంగా నెల వారి నిర్వహించే వ్యా ధి నిరోధక టీకాలు వేసే విధానం పరిశీలించరు.అదే విధంగా వాక్సిన్ నిల్వ చేసే కోల్డ్ చైన్ సిస్టం టీకాలు బాక్స్ ను తనిఖీ చేసి రికార్డు లు చూసి పలు చూసిన లు ఇచ్చారు హాజరు ఐనా తల్లులు (బాలింత లు, గర్భిణీ లు )కు సంపూర్ణ ఆరోగ్య విద్య బోధించరు.అదే విధంగా మధిర SC కాలనీ లో వున్నా ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పరిధి లో ఓల్డ్ SC కాలనీ అంగన్వాడీ కేంద్రం లో శనివారం జరుగుగు తున్న నెల వారి వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం ను తనిఖీ చేసి సిబ్బంది కీ పలు చూసిన లు ఇచ్చిన రు అనంత్ర కాలనీ లో బాలింత, గర్భిణీ లు గృహ లు సందర్శించి టీకాలు కార్డు లు తనిఖీ చేసినారు.ఈ కార్యక్రమం లో పీహెచ్ సి హెల్త్ సూపర్ వైజర్ లు గోవింద్, సుబ్బలక్ష్మి, సరోజినీ, లంకా కొండ య్య ఏఎన్ఎం లు వి విజయకుమారి, జె విజయలక్ష్మి, పీ సత్య వాణి,సిహెచ్ విజయకుమారి,అంగన్వాడీ లు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవి స్వీట్స్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా.

**సత్తుపల్లి జనవరి11 ప్రజా జ్యోతి.**

పట్టణంలోని బస్టాండ్ కాంప్లెక్స్ లో గల జొన్నలగడ్డ శ్రీనివాసరావు ఏర్పాటు చేసుకున్న దేవి స్వీట్స్ షాపును సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి క్వాలిటీ తో ప్రజలకు స్వీట్లు, తిను బండారాలు అందజేయాలని, మార్కెట్లో క్వాలిటీ తోటే ఉత్తమైన పేరు వస్తుందని జొన్నలగడ్డ శ్రీనివాసరావును అభినందించారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు,మానుకోట ప్రసాద్,మట్టా చెన్నారావు, విజయ సారధి రెడ్డి, చల్లగుండ్ల కృష్ణయ్య, కమల్ పాషా, యూనిస్,వంగరి రాకేష్ , గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# అర్హులందరికి ప్రభుత్వ పథకాలు చేరేలా పటిష్ట కార్యాచరణ

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-జనవరి 26 నుంచి నాలుగు నూతన పథకాల అమలు**

**-వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పథకం వర్తించేలా చర్యలు**

**-20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమి లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా**

**-ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడీఓ, మండల పంచాయతీ అధికారి, మండల వ్యవసాయ అధికారి ఈ పథకాల అమలుకు బాధ్యత వహించాలని కలెక్టర్ అన్నారు. ప్రతి గ్రామంలోని పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వ్యవసాయ విస్తరణ అధికారి, గ్రామ స్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులలో అనవసర అపోహలు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇల్లు లేదా కాలనీలుగా మారిన భూములు, రియల్ ఎస్టేట్ లే ఔట్, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలకు, గోదాములకు , మైనింగ్ కు వినియోగిస్తున్న భూములు, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములు, రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనుకూలంగా లేని భూములను జాబితా నుంచి తొలగించి వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అమలు చేయాలని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 2023-24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలు గా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలని, గ్రామ సభలో జాబితాపై ఏవైనా అభ్యంతరాలు వస్తే ఎంపిడీఓ 10 రోజులలోగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రోసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవో, పట్టణాలలో మున్సిపల్ కమీషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మొదటి విడత క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, ఈ జాబితాను అధికారులు జనవరి 15 లోగా ధ్రువీకరించి జనవరి 20 లోపు అభ్యంతరాలను స్వీకరించి జాబితా అందజేయాలని, గ్రామ/ వార్డు సభలను జనవరి 24 లోపు నిర్వహించి వ్యక్తిగత మంజూరు ఉత్తర్వులు జనవరి 26 నుంచి జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత, ఆ వివరాలను జిల్లా ఇంచార్జి మంత్రికి అందించాలని, ఏ గ్రామంలో ఎంత మంది అర్హులకు మొదటి విడత ఇల్లు అందించాలనేది మంత్రి పరిగణ ప్రకారం నిర్ణయం తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# శ్రీనిధి డిగ్రీ కళాశాలలో ముగ్గులు పోటీలు

**-రంగవల్లలుతో అలరించిన విద్యార్థులు**

**మధిర ఆర్ సి ప్రజా జ్యోతి**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ రోజు స్థానిక శ్రీనిధి డిగ్రీ కళాశాలలోలి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినిలు ఉత్సాహం గా ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు.రంగవల్లులతో అలరించారు. ఈ సందర్భం కళాశాల చైర్మన్ లివై అనిల్ కుమార్ నెహ్రూలిమాట్లాడుతూ సంక్రాంతి పండుగ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక .ఇది రైతుల పండగ .కొత్త ధాన్యం ఇంటికి వచ్చి రైతులందరూ ఎంతో సంతోషంగా జరుపుకుంటారు. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా మా కళాశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విద్యార్థినిలు అధిక సంఖ్యలో ఉత్సాహం గా పాల్గొన్నారని ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు ప్రధమ,ద్వితీయ,తృతీయ బహుమతులతోలి పాటు పాల్గొన్న విద్యార్థినిలకు కన్సోలేషన్ బహుమతిని అందించామని పేర్కొన్నారు.అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి రమేష్,డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బుచ్చిబాబు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులులి పాల్గొన్నారు.



# జనవరి 26 నుంచి నాలుగు సంక్షేమ కార్యక్రమాల అమలు

## రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

-ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగులో నిర్మించిన గృహ సముదాయాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

జనవరి 26 నుంచి పేద ప్రజల కోసం నూతనంగా నాలుగు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగులో నిర్మించిన 80 ఇళ్ల గృహ సముదాయాన్ని ప్రారంభించి, ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అప్పగించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి కానుకగా పేదలకు 80 డబుల్ బెడ్ రూం ఇండ్లు అందిస్తున్నామని అన్నారు. సంవత్సరం క్రితం ప్రజల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని, గత 10 సంవత్సరాల సమయంలో జరిగిన అవకతవకలను సరి చేసేందుకు సంవత్సర సమయం పట్టిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పేదలకు మన ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే ఇందిరమ్మ ఇల్లు అని, రాబోయే రోజులలో వేల సంఖ్యలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చడంలో గత పాలకులు నిర్లక్ష్యం వహించారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన శుక్రవారం జరిగిన కలెక్టర్ల సమావేశంలో రైతు భరోసా, నూతన రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, రైతుకూలీ లకు ఆర్థిక సహాయం వంటి పథకాలపై చర్చించామని, అర్హులకు జనవరి 26 నుంచి ఈ పథకాలు అమలు అవుతాయని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు అందుతాయని, వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరానికి 12 వేల రైతు భరోసా అందిస్తామని, భూమిలేని నిరు పేద కుటుంబాలకు సంవత్సరానికి 12 వేల రూపాయలను రెండు విడతలుగా అందిస్తామని అన్నారు. జనవరి 26 నుంచి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, మొదటి విడతలో ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ కు 3500 ఇండ్లు అందిస్తున్నామని, లబ్ధిదారుల సర్వే 90 శాతం పూర్తయిందని, గ్రామ కమిటీలు, గ్రామ సభలు పెట్టి అందరి సమక్షంలో అర్హులను ఎంపిక చేసి వారికి ఇండ్లు ఇస్తామని అన్నారు. రాబోయే రోజులలో రోడ్డు, పార్క్ నిర్మాణ పనులు ప్రారంభమవు తాయని, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కూడా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ఇండ్ల కోసం చాలా రోజుల నుంచి ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు నేడు శుభ దినమని అన్నారు. భూమి లేని నిరుపేదలకు సంక్రాంతి లోపు ఇండ్లు ఇవ్వాలనే లక్ష్యంతో గత నాలుగు నెలలుగా మంత్రి తీసుకున్న ప్రత్యేక చొరవ వల్ల నేడు ఇండ్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇప్పుడున్న ఇండ్లకు రోడ్డు కోసం కూడా మంత్రి రెండు కోట్లు మంజూరు చేశారని, అదే విధంగా ప్రజల కోరిక మేరకు జనవరి 20 లోపు ఇక్కడ అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజల అవసర పనులను మంత్రి వెంటపడి అధికారులతో చేయిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. మెప్మా ద్వారా మహిళలకు స్వయం ఉపాధి యూనిట్లు కూడా త్వరలో మంజూరు అవుతాయని అన్నారు. కుల, మతాలకు అతీతంగా పేదలకు ఇండ్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. కార్యక్రమంలో లిఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, కాలనీలో నివసిస్తున్న ప్రజల కోసం డంపింగ్ యార్డ్ నుంచి ఇక్కడి వరకు 2 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు టెండర్లు చివరి దశకు చేరాయని, వచ్చేవారం పనులు ప్రారంభమవుతాయని అన్నారు. కాలనీ మధ్యలో అందుబాటులో ఉన్న ఎకరం స్థలంలో 50 లక్షలతో పిల్లల కోసం ప్రత్యేక పార్క్, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, , సంబంధిత అధికారులు, 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ కుమార్, 59వ డివిజన్ కార్పొరేటర్ పట్టపోతుల లలిత రాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

---

# ఘనంగా మట్టా విపంచి వీరాజీ జన్మదిన వేడుకలు.

**సత్తుపల్లి జనవరి11 ప్రజా జ్యోతి.**

సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతుల, ముద్దుల కుమార్తెల విపంచి విరాజి లా జన్మదిన వేడుకలను కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే చిన్నారులకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు కమల్ పాషా, విజయ సారధి రెడ్డి, మట్టా చెన్నారావు, యూనిస్, మానుకోట ప్రసాద్,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి తదితరులున్నారు.

---

# సంక్రాంతి సంబరాల త్రివేణి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల అధ్యాపకులు భోగి పళ్ళను పోసి ఆశీర్వదించారు. బాలికలు చక్కని రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బిళ్ళను పెట్టి పాటలు పాడారు మరియు బాలురు పతంగులు ఎగురవేసి ఆహ్లాదం తో కేరింతలు వేశారు. విద్యార్థులు రకరకాల వేషధారణలను ధరించి పండగ సంబరాల్లో పాల్గొన్నారు పాఠశాల ఆవరణలో భోగి మంటలు వేశారు పాలు పొంగిచ్చి పొంగళ్లను చేశారు హరిదాసులు కోడి పందాలు మొదలైన అంశాలను ప్రదర్శించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రైతులకు పంటలన్నీ చేతికొచ్చి చక్కని ఆనందంగా వేడుకలు చేసుకోవడమే సంక్రాంతి అని సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడం ఉత్తరాయణంలోనే జరుగుతుందని ఇది ఎంతో పవిత్రమైన కాలమని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

---

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించిన ఎస్ఐ రాజారాం.

Network: 11-Jan-2025 5:49:57 pm IST
Local: 11-Jan-2025 5:49:57 pm IST

**కారేపల్లి, జనవరి 11, ప్రజా జ్యోతి:**

రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా సింగరేణి మండల ప్రజలకు శనివారం కారేపల్లి ఎస్ఐ ఎన్ రాజారామ్ రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రమాదాలు నిర్లక్ష్య పు డ్రైవింగ్, అతివేగపు ప్రయాణం, రోడ్డు భద్రతలపై అవగాహన లేకపోవడం ప్రమాదాలకు గురవుతున్నారని ఎస్ఐ పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన వ్యక్తికి ప్రథమ చికిత్స ఏవిధంగా చేయాలి అనే దాని గురించి వివరించారు. ఈ సందర్భంగా మూలమలుపుల మధ్య ,డివైడర్ల మధ్య రేడియం స్టిక్కర్లు అతికించి ప్రమాదాలు నిరోధానికై చర్య తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్య క్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి సౌజన్యంతో ముగ్గుల పోటీలు

**-ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల్లో జరిగిన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన పొంగులేటి మాధురి**

**-ఒక్కో మండలం నుంచి 500మందికి పైగా మహిళలు హాజరు**

**పాలేరు జనవరి11 ప్రజా జ్యోతి**

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సౌజన్యంతో పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ముగ్గుల పోటీలు జరుగుతున్నాయి. అందులో భాగంగా ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండలాల్లో శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఒక్కో మండలం నుంచి 500 మందికి పైగా మహిళలు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. పండుగకి రెండు రోజుల ముందే ఆయా మండలాల్లో పండుగ కోలాహలం కనిపించింది. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మంత్రి పొంగులేటి సతీమణి పొంగులేటి మాధురి హాజరై బహుమతులు అందించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకీ పార్టిసిపేషన్ బహుమతిని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో పాటు రెండు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గుండె సర్జరీ కోసం 2.5 లక్షల ఎల్వోసీ అందజేసిన రాష్ట మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

**పాలేరు జనవరి11 ప్రజా జ్యోతి**

పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం నేలపట్ల గ్రామానికి చెందిన తాటికొండ రేణుక గుండె సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నది.చికిత్స చేయించుకోవాడానికి స్థానిక ప్రజాప్రతినిధులు ధ్వారా మంత్రి పొంగులేటి శ్రీనన్న ద్రుష్టికి తీసుకరాగా హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో గుండె ఆపరేషన్ కొరకు 2.50 లక్షల రూపాయల ఎల్వోసీ మంత్రి మంజూరు చేశారని, ఆమె ప్రస్తుతానికి హాస్పిటల్ లో కోలుకుంటుందన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేలు మర్చిపోలేమని, జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## సంక్రాంతి శోభతో కలకలలాడిన కెపిఆర్ పాఠశాల

**-చిన్నారులకు భోగి పళ్ళు పోసిన ఎంఈఓ రాజేశ్వరరావు.**

**సత్తుపల్లి జనవరి11 ప్రజా జ్యోతి.**

భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన,సంక్రాంతి పండగ వేడుకలను ముందస్తుగా పట్టణంలోని కెపిఆర్ పాఠశాలలో శనివారం కరస్పాండెంట్ మందపాటి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు హాజరైనారు. ఈ సందర్భంగా పాఠశాలలో సంక్రాంతి ముగ్గులు వేసి, గొబ్బెమ్మలు పెట్టి, రంగవల్లులను అందంగా తీర్చిదిద్ది, చిన్నారులకు భోగి పళ్ళు పోసి సంక్రాంతి సంబరాలను అట్టహాసంగా జరిపినారు. భోగి మంటలు వేసి సంక్రాంతి పండుగ విశిష్టతను ఎంఈఓ చిన్నారులకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సెలవులు లో పిల్లలు తల్లిదండ్రులు బంధువులతో కలిసి పండగను ఘనంగా జరుపుకోవాలని, సెల్ ఫోన్ లకు దూరంగా వుండి, కుటుంబ సభ్యులతో గడపాలని ఆయన తెలియజేశారు. పాఠశాల చిన్నారులు వివిధ వేషధారణలో,ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కమర్తపుమురళి తెలంగాణ (పద్మశాలి సంఘం అధ్యక్షులు)ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వ్యవసాయ జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావు చిత్రపటానికి పాలాభిషేకం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

నేతన్న పొదుపు నేతన్నభద్రత నేతన్న భరోసా పథకాలను చేనేత అభయహస్తం పరిధిలోకి తీసుకొని వచ్చి 168 కోట్లు కేటాయించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వ్యవసాయ జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు నేతన్న పొదుపు ద్వారా కార్మికులు ఎనిమిది శాతం వాటా జమ చేస్తే రాష్ట్ర ప్రభుత్వం 16 శాతం జమ చేస్తుందని తెలిపారు ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 38,000 మంది కార్మికులకు లబ్ధి జరుగుతుందని తెలిపారు అలాగే 15వేల మంది పవర్లూమ్ కార్మికులు 8 శాతం పొదుపు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం 8 శాతం జమ చేస్తుందని తెలిపారు నేతన్న బీమా పథకం ద్వారా చేనేత పవర్లూమ్ అనుబంధ కార్మికులకు భీమా అందుతుందని తెలిపారు ఈ పథకంలో ఉన్నవారు మరణిస్తే నామినీకి 5 లక్షల రూపాయల అందుతుందని తెలియజేశారు నేతన్న భరోసా కింద కార్మికులు తయారు చేసిన వస్త్ర ఉత్పత్తులను ప్రోత్సహించి వేతన మద్దతు అందించేలా పని ఆధారంగా ప్రతీ కార్మికుడికి ఏటా 18 వేల రూపాయలు అనుబంధ కార్మికులకు 6 వేలు రూపాయలు అందజేయనున్నట్లు తెలిపారు ఈ పథకాల ద్వారా చేనేత కార్మికుల జీవితాలలో వెలుగు నింపే విధంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వ్యవసాయ శాఖ జౌళిశాఖ మాత్యులు శ్రీతుమ్మల నాగేశ్వరావు కి ప్రత్యేక ధన్యవాదాలు కమర్తపు మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు, జెల్ల లక్ష్మీనారాయణ, ఖమ్మం నియోజకవర్గం అధ్యక్షులుపెండెం జనార్ధన్ , ఉద్యోగ విభాగ అధ్యక్షులు రచ్చ శ్రీనివాస్, పిల్లలమర్రి కొండలరావు, పులిపాటి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాలలపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు

### మాల మహానాడు జిల్లా నేతలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం ఖమ్మం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవనంలో జరిగింది ,ఈ సమావేశమునకు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ మాలలపై ఎమ్మార్పీఎస్ నాయకులు కళాకారులు చేస్తున్న అసత్య ప్రచారాలు దూషణలు మానుకోవాలని హెచ్చరించారు ,రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలను చైతన్య పరిచేందుకు మాలలపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని ప్రజలకు తెలియజేసేందుకు జనవరి 15 నుండి గ్రామాల్లో మండలాల్లో పర్యటించి మాలలను చైతన్య పరుస్తామని గుంతేటి తెలిపారు మాల మహానాడు సలహాదారులు లింగాల రవికుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధించిన ఎస్సీ రిజర్వేషన్లను మాల,మాదిగ ఉపకులాల లో లబ్ధి పొందిన విద్య ద్వారా ప్రతిభ ఆధారంగా రిజర్వేషన్లను పొందారని మాదిగల అవకాశాలను మాలలు గుంజుకోలేదని అందరూ అభివృద్ధిని సాధించాలని లింగాల రవికుమార్ అన్నారు .ఇప్పటివరకు మాల, మాదిగ, ఉప కులాల జనాభా ఎవరు ఎంత మేరకు రిజర్వేషన్లు పొందారో ప్రభుత్వపరంగా ఎలాంటి సర్వే జరగలేదని అలాంటప్పుడు మాలలే ఎక్కువ లబ్ధి పొందారని ఎలా అంటారని లింగాల ప్రశ్నించారు. ప్రస్తుత జనాభా ప్రకారం 15% నుండి 20% కు ఎస్సీ రిజర్వేషన్ లు పెంచాలని ప్రైవేటు లో రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నేతలు వరద నరసింహారావు దామల్ల సత్యనారాయణ కొరివి దయానంద్ కొట్టే సుధాకర్ గాదరి బాబు సప్పిడి ప్రభాకర్ దాసరి శ్రీనివాస్ తలారి రాధాకృష్ణ పేరం మల్లయ్య కొరివి భాస్కర్ కామ ప్రభాకర్ జి శ్రీనివాస్ కరాటే వేణు మేనయ్య కొప్పుల రామారావు కాసి మల్ల వెంకటేశ్వర్లు ఫిరంగి నరసింహారావు గురుమూర్తి గుండ మాల అంజి రెంటాల ఉపేందర్ బాలకృష్ణ మహిళా నాయకురాలు నీలవేణి తదితరులు పాల్గొన్నారు.

## మంచుకొండ బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా కోరిన నాయకులు

ఖమ్మం నియోజకవర్గ
విస్తృతస్థాయి సమావేశం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

శనివారం స్థానిక తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు క్యాంపు కార్యాలయంలో జరిగినటు వంటి ఖమ్మం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు శ్రీ పువ్వల్ల దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ రఘునాధపాలెం మండలం మంచుకొండ పరిధిలో ఏర్పాటు చేస్తున్న వంటి లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతున్న మన మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు,తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఇన్చార్జి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తం కుమార్ రెడ్డి,రెవిన్యూ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నారు. ఈ సందర్భంగా జరిగేటువంటి బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా ఖమ్మం నియోజకవర్గ ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకలు మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నగర మేయర్ పూనకొల్లు నీరజ,డిప్యూటీ మేయర్ ముక్తార్‌బిఫాతిమా జోహార, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధ కిషోర్, యర్రం బాలగంగాధర తిలక్,పుచ్చకాయల వీరభద్రం,కమర్తపు మురళి,మిక్కిలినేని నరేందర్,దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, చోటేబాబా,హుస్సేన్,నాగండ్ల దీపక్ చౌదరి,కార్పొరేటర్లు లకావత్ సైదులు,పాలెపు వెంకటరమణ,రాపర్తి శరత్ ,నాగుల్ మీరా ,గజ్జల వెంకన్న,మందడపు మనోహర్,కొప్పెర ఉపేందర్ మరియు యారగర్ల హనుమంతరావు,తల్లాడ రమేష్,ఎండి ఖాదర్ బాబా,తాత రఘురాం, చెరుకూరి పూర్ణ,లకావత్ దీప్లానాయక్,కేలోత్ దేవ్ సింగ్,బాలాజీ,బండి వెంకన్న, రాముర్తి నాయక్,పెద్ద ఎత్తున పాల్గొన్న నియోజకవర్గ ముఖ్య నాయకులు,పార్టీ కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

---

## మంత్రి పొంగులేటి నిర్వహణలో ముగ్గుల పోటీలు భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలు

### -మొదటి బహుమతి అందుకున్న మేకల కృష్ణవేణి

### -విజేతలకు బహుమతులు అందించిన పొంగులేటి మాధురీ రెడ్డి

**తిరుమలాయపాలెం, జనవరి 11, ప్రజా జ్యోతి :**

సంక్రాంతి పండుగ సందర్భంగా పాలేరు శాసనసభ్యులు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలకు ఎంతో ఆదరణ సంతరించుకుంది నియోజకవర్గంలోని కూసుమంచి, నేలకొండపల్లి ఖమ్మం రూరల్, తిరుమలయపాలెం మండలంలో ముగ్గుల పోటీలు నిర్వహించగా మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని రంగవల్లులను వేసేందుకు పోటీపడ్డారు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి ముగ్గుల పోటీల్లో మండల వ్యాప్తంగా ఉన్న 40 గ్రామ పంచాయతీల పరిధిలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి పిండిప్రోలు గ్రామానికి చెందిన మేకల కృష్ణవేణి గెలుపొందగా రెండో బహుమతి కొక్కిరేణి గ్రామానికి చెందిన నందిని మూడో బహుమతి పిండ్లిప్రోలు గ్రామానికి చెందిన పాసలాది అరుణ గెలుపొందగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్క మహిళకు బహుమతులు అందించారు. గెలుపొందిన విజేతలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి మాధురి రెడ్డి బహుమతులు అందించి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగ మహిళలకు ఎంతో ప్రత్యేకమని ప్రతి ఒక్కరూ సంక్రాంతి పండుగ వచ్చిందంటే ఇంటి ముందు ముగ్గుతో మహిళలు రంగవల్లులను దిద్ది తమ ప్రతిభను కనబరుస్తారు. మహిళల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్వహిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ ముగ్గుల పోటీలు కొనసాగుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, మంత్రి పొంగులేటి వ్యక్తిగత సహాయకులు తంబురి దయాకర్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, తాహసిల్దార్ పి.వి.రామకృష్ణ, ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఎంపీఓ సూర్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడా మంగీలాల్ నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూదిమట్ల వెంకట్, మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్, పత్తి నాగేశ్వరావు, గుగ్గిళ్ళ అంబేద్కర్, సైఫుద్దీన్, సిరి గద్ద ఉపేందర్, పిండిప్రోలు మాజీ సర్పంచ్ తాతా బిక్షమయ్య, చామకూరి శ్రీనివాస్, రావూరి యాకుబ్ రావు, దొడ్డ గురవయ్య, జాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

---

## ఎమ్మెల్యే రాగమయికి ప్రసాదాన్ని అందించిన గుర్రం శ్రీనివాసరావు..

**తల్లాడ, జనవరి 11 (ప్రజా జ్యోతి న్యూస్):**

తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం శ్రీనివాసరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం నుండి తీసుకొచ్చిన ప్రసాదం (లడ్డూను) శనివారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు అందించారు. ఎమ్మెల్యే కుమార్తెలు విపంచి, విరాజిల జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ నాయకుడు బుష్ ఉన్నారు.

---

## గుగులోతు అమర్ సింగ్ కు ఘన నివాళులర్పించిన ప్రముఖులు.

**కారేపల్లి, జనవరి 11, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల కేంద్రానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు గూగులోత్ సంతోష్ తండ్రి, జిల్లా కాంగ్రెస్ నాయకులు బానోతు రామ్మూర్తి నాయక్ బావఅగు గూగులోత్ అమర్ సింగ్(బాల్య) దశదిన కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాదరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయకు తనయుడు విగ్నేష్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళ నాయకురాలు పగడాల మంజుల, బానోతు దేవుల నాయక్, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, పెద్ద పోయిన ఉమా శంకర్, అడ్డగోడ ఐలయ్య, రావూరి శ్రీనివాసరావు, మాజీ ఐటి కమిషనర్ గుగులోతు శంకర్ నాయక్, మండల నాయకులు, తదితర ప్రముఖులు అమర్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

---

## ఆటో డ్రైవర్ లు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

### - కూసుమంచి ఎస్.ఐ.నాగరాజు

SURYAPET KHAMMAM ROAD PRIVATE LIMITED NH 365

**పాలేరు జనవరి11 ప్రజా జ్యోతి**

ఆటో డ్రైవర్ లు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని కూసుమంచి ఎస్ ఐ నాగరాజు తెలిపారు.రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా శనివారం కూసుమంచి కేంద్రంలోని చౌరస్తా వద్ద ట్రాఫిక్ నియమాలపై ఆటో డ్రైవర్ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ లు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వుండాలని అన్నారు. ప్రతిరోజూ తమ వాహనాల కండిషన్ చెక్ చేసుకోవాలని, ప్రయాణికులను క్షేమంగా గమ్య స్థానాలకు చేర్చాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, తక్కువ దూరం ఉన్న రాంగ్ రూట్ లో ప్రయాణించవద్దని తెలిపారు. ఆటోలు కెపాసిటీకి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని,రోడ్డు మీద వెళుతున్నప్పుడు ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా డ్రైవింగ్ చేయాలన్నారు.అతివేగం ప్రమాదకరమని, జాతీయ రహదారిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఆటోకు కచ్చితంగా నెంబర్ ప్లేట్ కలిగి వుండాలని, మైనర్ లకు వాహనాల ఇవ్వవద్దని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో జాతీయ రహదారి భద్రత పెట్రోలింగ్ అధికారి సతీష్, చందు ,గోపి, సురేష్ పలువురు ఆటో డ్రైవర్ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ఇందిరమ్మ ఇళ్ల "సూపర్ చెక్".

**కారేపల్లి, జనవరి11 ,ప్రజా జ్యోతి :**

ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సూపర్ చెక్ కార్యక్రమం మండలంలో ముమ్మరంగా జరుగుతుంది. సింగరేణి మండలం ఎంపీడీవో జి సురేందర్ సూపర్ చెక్ లో భాగంగా శనివారం కారేపల్లి గ్రామంలో పలువురు లబ్ధిదారుల ఇళ్లను సర్వే చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు అందజేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు.ఇందిరమ్మ ఇళ్ళ యాప్ లో నమోదు చేసిన వివరాలతో, సూపర్ చెక్ సర్వేలో ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలు సరిపోల్చి ఫోటోల రూపంలో నిక్షిప్తం చేయడం జరుగుతుందన్నారు. మండల వ్యాప్తంగా ఇప్పటికే పలు గ్రామాలలో సర్వే నిర్వహించామని, రాష్ట్ర స్థాయి నుంచి 700 లబ్ధిదారుల వివరాలు సూపర్ చెక్ కోసం వచ్చాయని, వాటిలో 400 లబ్ధిదారులను ఇప్పటికే సూపర్ చెక్ సర్వే చేసినట్లు పేర్కొన్నారు.

## ప్రజల దీవెనలే నన్ను కాపాడాయి..

### -ఎన్జీవో ఇస్నపల్లి శ్రీనివాస్..

**తల్లాడ, జనవరి 11 ( ప్రజా జ్యోతి న్యూస్ ):**

ప్రజలందరి దీవెనలు, తాను చేసిన మేలులే ప్రాణాప్రాయం నుండి కాపాడాయని మారత్తమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు ఎన్జీవో ఇస్నపల్లి శ్రీనివాస్ అన్నారు. గత వారం రోజులుగా అనారోగ్యంతో హాస్పటల్లో చేరిన శ్రీనివాస్ శనివారం స్వగృహమైన అన్నారు గూడేనికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది అభాగ్యులకు, నిరుపేదలకు, అట్టడుగుల వర్గాల వారికి దాతల సాయంతో చేయూతనందించినట్లు గుర్తు చేశారు. వారికి చేసిన సేవలే తనను బ్రతికించాయన్నారు. ప్రజల దీవెనల నిరంతరం గుర్తుపెట్టుకుంటానని తెలిపారు. తాను కోలుకోవాలని ప్రార్థనలు చేసిన, సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## ఉద్యోగం సాధించిన ప్రియాంకకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు..

**తల్లాడ, జనవరి 11 (ప్రజా జ్యోతి న్యూస్):**

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ నాయకులు సూదా హనుమంతరావు, ధనలక్ష్మి దంపతుల కుమార్తె ప్రియాంక సాఫ్ట్ వేర్ ఇంజనీరు ఉద్యోగం సంపాదించింది. ఈ సందర్భంగా ఢిల్లీలో ఉద్యోగం నిమిత్తం వెళుతున్న సందర్భంగా ప్రియాంకకు గ్రామ కాంగ్రెస్ నాయకులు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు (కె.వి), పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు(ట్రాక్టర్), సిపిఎం నాయకులు పులి వెంకట నరసయ్య ఆమెకు స్వీట్లు తినిపించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. చిన్ననాటి నుండి మంచిగా చదువుకొని తల్లిదండ్రులతో పాటు గ్రామానికి మంచి పేరు తెచ్చిన సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్ యాకుబ్ పాషా, గోవిందు సురేష్, కోసూరు రామారావు తదితరులు ఉన్నారు.

## స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి..

### -కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్..

**తల్లాడ(వైరా), జనవరి 11 ( ప్రజా జ్యోతి న్యూస్ ):**

స్థానిక ఠాగూర్ విద్యా సంస్థలైన క్రాంతి జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 12న జరపబడుతుందని, భారతదేశ అవనత్యంని, సనాతన ధర్మాన్ని, ప్రపంచ నలుమూలల సాటిచెప్పిన మహానీయుడని, ఓటమి అనేది నిరంతరం శ్రమించే శ్రామికులను చూసి భయపడుతుందని, పవిత్రంగా ఉండటం, ఇతరులకు మంచి చేయడమే మతాలయొక్క సారాంశం అని స్వామి వివేకానంద చెప్పిన మాటలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థలు చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంయోగిత, ఎన్.ఎస్.ఎస్ పి.ఓ లింగారావు, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు, అధ్యాపకులు వేణు, మజీద్, చైతన్య, లత పాల్గొన్నారు.

## సైబర్ నేరగల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

శనివారం ఖమ్మం 2 వ పట్టణంలో సైబర్ నేరం జరిగింది దాని వివరాలు స్టేషన్ హౌస్ ఆఫీసర్ బి బాలకృష్ణ చెప్పిన విధానం ఈలా ఉన్నాయి

సైబర్ కేటుగాళ్లు బాధితురాలు ఫోన్ నెంబర్ కి మెసేజ్ చేసి డెలివరీ ఏజెంట్ అని పార్సిల్ ఒకటి వచ్చిందని మెసేజ్ రాగా ఫిర్యాది పార్సల్ మెసేజ్ చేయగా అప్పుడు వాళ్ళు వీడియో కాల్ చేసి క్యాష్ గిఫ్ట్ చూపించి మీకు లాటరీ తగిలింది 67 లక్షలు వస్తాయని మీరు 20,000 కడితే ఆ లాటరీ అమౌంట్ మీకు పంపిస్తామని చెప్పి మోసగాళ్లు విడతల వారీగా బాధితురాలు వద్దనుండి నాలుగు లక్షల ఇరవై నాలుగు వేల రూపాయలు మోసం చేసి తీసుకున్నారు ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓ ఇట్టి విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో సైబర్ కేటుగాళ్లు బాధితులను మోసం చేసే అవకాశం ఉన్నందున టూ టౌన్ పోలీసు కొన్ని జాగ్రత్తలు తెలియజేశారు.ఇట్టి విషయాలను ప్రజలు గమనించగలరు. మీకు లాటరీ డబ్బులు తగిలాయి అంటూ అమౌంట్ మీకు పంపించాలి మీరు మాకు అమౌంట్ పంపించండి అని ఎవరైనా సైబర్ కేట్ గా వాళ్ళు మీకు ఫోన్ చేస్తే స్పందించవద్దు. ఓఎల్ఎక్స్ లో సెకండ్ హ్యాండ్ వస్తువులు మంచి కండిషన్ లో ఉన్నవి తక్కువ రేట్ అని చూపించి మిమ్మల్ని మోసం చేసే అవకాశం ఉంది. కనుక జాగ్రత్తగా ఉండగలరు.సైబర్ కేట్ గాళ్లు మీకు ఉద్యోగాల ఎరవేసి మీకు వర్క్ ఫ్రొం హెూం అని చెప్పి మొదటగా కొంత నగదు మీకు చెల్లించి మిమ్మల్ని సైబర్ నేరంలో మిమ్ములను ఇరికించి తర్వాత మీ వద్ద నుండి డబ్బులు వసూలు చేయడం ప్రారంభిస్తారు కావున ఇట్టి విషయంలో కూడా బాధితులు జాగ్రత్తగా ఉండాలని జాగ్రత్తగా ఉండగలరు. మీకు ఉద్యోగం ఇప్పించే విషయంలో ఎటువంటి కంపెనీలు అయినా ముందుగా మీరు డబ్బులు చెల్లించాలని బాధితులని మోసం చేయవు కావున ఇటువంటి విషయాలు పట్ల జాగ్రత్త వహించాలి. మీ ఆధార్ కార్డు ద్వారా కొన్ని డ్రగ్ సప్లై అయినాయని మిమ్మల్ని బెదిరించి మీ వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తారు అట్టి విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి.

## ఎమ్మెల్యే కుమార్తెలు జన్మదిన వేడుకల్లో తల్లాడ నాయకులు..

**తల్లాడ, జనవరి 11 (ప్రజా జ్యోతి న్యూస్):**

సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్తెలు విపంచి, విరాజీల జన్మదిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కటింగ్ చేపించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, గుర్రం శ్రీను, కటికి కిరణ్ కుమార్ , కాపా మహేష్, గుండ్ల వెంకటేశ్వర్లు, బుష్, వరికొల్లి వంశీ పాల్గొన్నారు.

## ఘనంగా చైతన్య ఇంజనీరింగ్ కాలేజీలో నోవాటో వేడుకలు.

**పాలేరు జనవరి11 ప్రజా జ్యోతి**

శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ కాలేజీ నందు నోవాటో వేడుకలు ఘనంగా నిర్వహించారు . కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ డిప్లమా విద్యార్థుల అభ్యున్నతికి కళాశాల ఎంతగానో కృషి చేస్తుంది అన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి ఎస్బి టెట్ చైర్మన్ పుల్లయ్య మాట్లాడుతూ పాలిటెక్నిక్ డిప్లమా విద్యార్థులు ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించుకోవడం ఆనందంగా ఉంది అన్నారు. సాంకేతిక రంగంలో జరిగేటటువంటి మార్పులను అవగాహన చేసుకుని దానికి అనుగుణంగా విద్యార్థి తనకు తాను మార్పు చెందిన అప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి అవకాశం ఉంటుంది అన్నారు. నూతన సాంకేతిక ఉరవడులకు సామాజిక స్పృహను జోడించి అభ్యసించడం ద్వారా విద్యార్థులు ఎంతో ఉన్నత భవిష్యత్తును ఉన్నత స్థానాన్ని చేరుకోవడానికి సాధ్యమవుతుంది అన్నారు. కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్మీడియట్ వయసు అంటే సర్దుబాటు సమయం అని అర్థం ఈ సమయంలో వారు తీసుకునే నిర్ణయాలు వారి భవిష్యత్తును నిర్ణయిస్తాయి కాబట్టి ప్రతి విద్యార్థి తా ఆమె భవిష్యత్తులో ఎలా ఉండాలో నిర్ణయించుకోవడానికి ఇది సరైన సమయం అన్నారు. వారి ఎంచుకున్న మార్గంలో విజయం సాధించడానికి మా శ్రీ చైతన్య విద్యాసంస్థలు తగినంత సహాయ సహకారాలు అందిస్తాయి అన్నారు. కళాశాల డైరెక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ ఈ నోవాటో ప్రోగ్రాం ద్వారా డిప్లమా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు స్వాగతం పలకటం ఆహ్వానించదగిన విషయమని, విద్యార్థి నిరంతరం విద్యనార్జించడానికి శ్రమించినప్పుడు మాత్రమే అనుకున్న లక్ష్యాలను సాధించడానికి అవకాశం ఉంటుంది అని వారి లక్ష సాధనకు శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్ సామాజికపరంగా, సాంకేతిక పరంగా వారికి అన్ని రకాలుగా శిక్షణలు ఇవ్వటానికి కృషి చేస్తుంది అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి కళాశాలకు చేరుకునేటటువంటి క్రమంలో ఆత్మ నియోనతా భావానికి లోను కాకుండా వారిని ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులకు సంబంధించి జరిగేటటువంటి ఆహ్వాన కార్యక్రమంలో భాగస్వాములు చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. దీనిలో పాల్గొన్న విద్యార్థులు ఎంతో ఉత్సాహంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల బి ఓ జి మెంబెర్ ప్రొఫెసర్ కృష్ణ మూర్తి మాట్లాడుతూ మేము మా విద్యార్థులు జాతీయ మరియు అంతర్జాతీయ సంస్థల్లోకి ప్రవేశించడానికి ఉత్తమ విద్యా ప్రమాణాన్ని అందిస్తున్నాము అని మా విద్యార్థులు భారతదేశం విదేశాలలో అనేక ఎమ్.ఎన్.సీ లలో ఉద్యోగాలు పొందడానికి మా నాణ్యతకు నిజమైన ఫలితాలు మా కళాశాలలోని ప్రతి విద్యార్థికి మేము అందించే విద్య యొక్క ప్రమాణాన్ని చూపుతాయి అని అన్నారు. డాక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ ప్రపంచాన్ని జయించాలి అంటే డిప్లొమా చదివే ప్రతి ఒక్కరు ప్రాక్టీకల్స్ పై మంచి అవగాహనా పెంచుకోవాలని, అప్పుడు సబ్జెక్టు పై మంచి అవగహన వస్తుంది అని మెకానికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ వంటి విభాగాల్లో డిప్లొమా పూర్తి చేసిన వారు స్వయం ఉపాధి ద్వారా కూడా స్థిరపడొచ్చు అని తెలిపారు. ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ నేడు పాలిటెక్నిక్ అభ్యర్థులకు కార్పొరేట్ సంస్థలు ఎర్రతివాచీ పరుస్తున్నాయి. ప్రారంభంలో ఏడాదికి రూ 1.5 నుంచి 2 లక్షల ప్యాకేజీతో సంస్థలు ఉద్యోగాలిస్తున్నాయి. ఐటీ బూమ్ ఉన్నా, లేకున్నా.పాలిటెక్నిక్ చదివినవారికి భారీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఖాయం అన్నది నిపుణుల అభిప్రాయం. మరోవైపు తక్కువ ఖర్చుతో సాంకేతిక విద్యను అందించే కోర్సులివి అని దాంతో పాలిటెక్నిక్ కోర్సుల వైపు మొగ్గుచూపేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది అని తెలిపారు.డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమాజం లో మంచి పేరు తెచ్చుకోవాలి అంటే సోషల్ మీడియా సాధనలు కు దూరంగా ఉండాలని, అప్పుడు చదవుపై వ్యక్తి గత శ్రద్ద పెట్టవచ్చు అని,ఇలా చేస్తే అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చు అని తెలిపారు.అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి మాట్లాడుతూ సమాజం లో వస్తున్న మార్పులు ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటికీ అనుగుణంగా తర్పిదు పొందాలి అని తెలిపారు పాలిటెక్నిక్ కోర్సుల్లో ఐదో సెమిస్టర్లో ఆరునెలలు విద్యార్థి తప్పనిసరిగా పరిశ్రమలో శిక్షణ పొందాలనే నిబంధనను తాజాగా అమల్లోకి తెచ్చారు. తద్వారా విద్యార్థికి ప్రాక్టికల్ నాలెడ్జతోపాటు అనుభవం కూడా వస్తుందిఅని అన్నారు, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సెక్రటరీ పుల్లయ్య గారితో బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమం లో విద్యార్థుల నృత్య ప్రదర్శన అలరించింది విద్యార్థులు అట పాటలతో అలరించారు, ఈ కార్యక్రమం లో కళాశాల విభాగల అధిపతులు కుమార్ , హరి ప్రసాద్, చిరంజీవి , కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వివేకానంద ఎక్స్ లెన్స్ భవనాన్ని ప్రారంభించిన తుమ్మల, ఎంఎల్ఏ మట్టా.

### -గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల.

**సత్తుపల్లి జనవరి11 ప్రజా జ్యోతి.**

పట్టణ శివారులోని జేవియర్ పార్క్ వద్ద, వివేకానంద స్వామి సెంటర్ లో ఇటీవల నిర్మించిన స్వామి వివేకానంద సెంటర్ ఫర్ ఎక్స్ లెన్స్ భవనాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టారాగమయి దయానంద్ లతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ, యువకులు వ్యక్తిగతంగా తన కాళ్ళపై తాను నిలబడేందుకు ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రం అభినందనీయమని అన్నారు. ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యక్తిగతంగా పనులు చేసుకొని,కుట్టుమిషన్లు బ్యూటీ కోర్స్,కంప్యూటర్ ప్లంబింగ్,ఎలక్ట్రీషన్ వంటి వివిధ నైపుణ్యం గల పనులను శిక్షణ ఇచ్చేందుకు దీనిని ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని రామ గోవిందపురంలో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని వారు ప్రారంభించారు. గ్రామస్తులు వారిని పూలతో స్వాగతం పలికారు.

అనంతరం బజాజ్ షోరూం నూతనంగా నిర్మించిన భవనాన్ని మంత్రి ఎమ్మెల్యే పరిశీలించి కమల్ పాషా ను అభినందించారు. వివేకానంద సంఘ బాధ్యులు మంత్రి తుమ్మలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు,కృష్ణయ్య,మట్టా చెన్నారావు, ,మానుకోట ప్రసాద్,రఫీ,యూనిస్, వంగరి రాకేష్, విజయ సారధి రెడ్డి గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, శివ వేణు, వినుకొండ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు వివేకానంద సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గుర్రై మహిళ ఆత్మహత్య.

**సత్తుపల్లి జనవరి11 ప్రజా జ్యోతి.**

మనస్థాపానికి గుర్రై మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్ ఐ వీరప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన కుంట చిన్న వెంకటేశ్వర్లు, దుర్గమ్మ ల మూడవ సంతానం కుంట మారేశ్వరి (40) ఇటీవల శరీరంలో ఎలర్జీ రావడంతో మనస్థాపానికి గుర్రై గత బుధవారం ఇంట్లో నుంచి బయటికి వెళ్ళింది. కుటుంబ సభ్యులు వెతికినను కనపడ పోయేసరికి బుధవారం సాయంత్రం తమ్మిలేరు వాగులో శవమై తేలింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించగా కుంటా మారేశ్వరి అని తెలిసింది. మృతురాలు అవివాహితురాలు అక్క భారతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జయ ఒలింపియాడ్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబురాలు

**జనవరి11 ప్రజా జ్యోతి.**

జయ ఒలంపియాడ్ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించినట్లు జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి. జ్యోతి, జెల్లా పద్మ లు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వహించిన ముగ్గుల పోటీలో పాఠశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని ప్రాంగణాన్ని రంగు రంగుల ముగ్గులతో అలంకరించారని, పోటీలో దాదాపు 500 మంది విద్యార్థినులు పాల్గొన్నారని పోటీ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు చదువులు ఆటపాటలే కాకుండా సంస్కృతి సాంప్రదాయాలు పండుగల విశిష్టతల గురించి తెలుసుకొనుటకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని చెప్పారు. విద్యార్థులు సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపే విధంగా హరిదాసులు, గంగిరెద్దులు, పతంగులను ముగ్గులలో రంగు రంగులతో వేసిన, పాఠశాల ప్రాంగణం ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.